

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


కానాల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో వైభవంగా నాగులచవితి వేడుకలు.




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 సంచిక - 231 పేజీలు - 08 వెల - 05/- | సోమవారం 17-07-2026


# భోగాపురంలో దిగే తొలి విమానం ఇదే.. ప్రయాణికులకు గిఫ్టులు!



- భోగాపురం ఎయిర్‌పోర్టులో మొదలుకానున్న విమాన సర్వీసులు
- హైదరాబాద్ నుంచి తొలి విమానంగా ఇండిగో ఫ్లైట్
- తొలి ప్రయాణికులకు ఏటికొప్పాక బొమ్మలతో ప్రత్యేక స్వాగతం
- బెంగళూరు నుంచి రెండో విమానంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

*ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరుతూ, భోగాపురంలో నూతనంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు ఈ అర్ధరాత్రి తర్వాత ప్రారంభమవుతున్నాయి. ఈ చారిత్రక ఘట్టానికి నాంది పలుకుతూ హైదరాబాద్ నుంచి ఇండిగో విమానం తొలిసారిగా ఇక్కడి రన్‌వేపై అడుగుపెట్టనుంది. ఈ అపురూప క్షణంతో ఈ ప్రాంత విమానయాన చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలు కానుంది.*



విమానాశ్రయ ప్రారంభోత్సవంలో భాగంగా తొలి విమానంగా ఇండిగోకు చెందిన 6జు6408 ఫ్లైట్ హైదరాబాద్ నుంచి ఉదయం 6:45 గంటలకు భోగాపురంలో ల్యాండ్ అవుతుంది. ఆ తర్వాత కొద్దిసేపటికే, ఉదయం 7:30 గంటలకు బెంగళూరు నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ×శ2064 విమానం కూడా ఇక్కడికి చేరుకుంటుంది. ఈ రెండు విమానాల రాకతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభమవుతాయి.

మిగతా 2లో

## నేడు నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు..

- సోమవారం నుంచి ఏపీ శాసనసభ వర్షాకాల సమావేశాలు
- ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదన్న కారణంతో అసెంబ్లీకి వైసీపీ దూరం
- శాసనమండలిలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని జగన్ వెల్లడి
- సభకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపు




ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయ సభలను సమావేశపర్చనున్నారు. అయితే, వైసీపీ.. అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించడంతో ఈసారి కూడా సభ కూటమి సభ్యులతోనే జరగనుంది. ప్రతిపక్ష నేత (ఎల్‌ఓపీ) హోదా నిరాకరణకు నిరసనగా తమ బహిష్కరణ కొనసాగుతుందని వైసీపీ ఇప్పటికే స్పష్టం చేసింది. మరోవైపు, ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావం, రైతుల సమస్యలు, అమరావతి రాజధాని నగర నిర్మాణ పనుల పురోగతి వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈ అంశాలపై అధికారపక్షం తన వాదనను వినిపించనుంది.స్పీకర్ ఆహ్వానం.. వైసీపీ తిరస్కరణ సమావేశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం తెలిపారు.

మిగతాది 2లో

## చర్లపల్లి నుంచి గోరఖ్‌పూర్‌కు కొత్త రైలు..




- చర్లపల్లి నుంచి గోరఖ్‌పూర్‌కు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్
- అక్టోబర్ 2న ప్రారంభం కానున్న సర్వీసులు
- పూర్తిగా నాన్-ఏసీ, స్లీపర్ కోచ్‌లతో ప్రయాణం
- తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, యూపీ మీదుగా రాకపోకలు
- హైదరాబాద్ నుంచి ఇది ఆరవ అమృత్ భారత్ సర్వీస్

హైదరాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు ప్రయాణించే వారికి దక్షిణ మధ్య రైల్వే శుభవార్త అందించింది. చర్లపల్లి టెర్మినల్ నుంచి గోరఖ్‌పూర్ జంక్షన్ మధ్య కొత్త

## ప్రభుత్వాల సెన్సార్‌షిప్‌పై ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం..

● కంటెంట్ తొలగింపుపై ప్రభుత్వ ఆదేశాలను బహిర్గతం చేయనున్న ఎక్స్ ● పారదర్శకత పెంచడంలో భాగంగానే ఈ నిర్ణయమన్న ఎలాన్ మస్క్ ● ఏ ప్రభుత్వ ఏజెన్సీ అభ్యర్థించిందో యూజర్లు చూడగలరు ● మస్క్ యాజమాన్యంలో ప్రభుత్వ అభ్యర్థనల అమలు రేటు అధికమని నివేదిక




## హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన ఏపీ సీఎం చంద్రబాబు

- హైదరాబాదులో ఘనంగా జరిగిన బండ్ల గణేశ్ కుమార్తె జనని వివాహం
- పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో ఏడడుగులు
- హైదరాబాద్ వేదికగా జరిగిన వేడుకకు రాజకీయ, సినీ ప్రముఖులు



ప్రముఖ సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగాయి. ఆయన కుమార్తె జనని వివాహం ఆదివారం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సూర్య తేజతో ఆమె ఏడడుగులు వేశారు. ఈ వివాహ వేడుకకు రాజకీయ, సినీ రంగాలకు చెందిన అగ్ర ప్రముఖులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నగరంలోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులు జనని, సూర్య తేజ వద్దకు వెళ్లి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

మిగతాది 2లో



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై దృష్టి!

● షారుఖ్ 'స్వదేశ్' సినిమా చూసి భారత్‌కు తిరిగొచ్చిన దీప్కే ● వందకు పైగా సార్లు ఈ సినిమా చూశానని వెల్లడి ● మహారాష్ట్రలో 'స్కూల్ ఠీక్ కరో' ప్రచారాన్ని ప్రారంభం ● ఈయన నిరసనతోనే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

సినిమాలు కేవలం వినోదాన్ని మాత్రమే కాదు, కొందరి జీవితాల్లో బలమైన స్ఫూర్తిని నింపి,

మిగతాది 2లో

## విజయవాడలో డీఎస్సీ టీచర్ల 'ఆత్మగౌరవ ర్యాలీ'..

వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఉపాధ్యాయుల తీవ్ర ఆగ్రహం

- విజయవాడలో మెగా డీఎస్సీ టీచర్ల ఆత్మగౌరవ ర్యాలీ
- ప్రచారం ఆపకుంటే ప్రకాశం బ్యారేజీలో కలిపేస్తామని హెచ్చరిక
- ర్యాలీలో పాల్గొన్న వేలాది మంది నూతన ఉపాధ్యాయులు
- కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే కించపరుస్తున్నారని ఆవేదన



తమ నియామకాలపై వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారంటూ మెగా డీఎస్సీ-2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులు ఆదివారం విజయవాడలో భారీ 'ఆత్మగౌరవ ర్యాలీ' నిర్వహించారు. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేస్తున్న ఆరోపణలు వెంటనే ఆపకపోతే వైసీపీని ప్రకాశం బ్యారేజీలో కలిపేస్తామంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి సుమారు 7,000 మందికి పైగా నూతన ఉపాధ్యాయులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

మిగతాది 2లో

## రైల్వే స్టేషన్లలో కలుషిత నీరు.. కాగ్ నివేదికతో రంగంలోకి దిగిన కేంద్రం



2

- రైల్వే స్టేషన్లలో కలుషిత తాగునీటిపై కాగ్ నివేదికతో కేంద్రం అప్రమత్తం
- మంత్రి అశ్విని వైష్ణవ్ ఉన్నతస్థాయి సమీక్ష.. తక్షణ చర్యలకు ఆదేశం
- హైదరాబాద్ సహా 8 స్టేషన్ల నీటిలో 'ఇ కొలి' బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తింపు
- దేశవ్యాప్తంగా 20,000 చోట్ల కొత్త ఫిల్టర్ల ఏర్పాటుకు రైల్వే శాఖ నిర్ణయం
- 89 శాతం స్టేషన్లలో కనీస సౌకర్యాల కొరత ఉందని కూడా కాగ్ నివేదిక వెల్లడి

## బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం



● నిర్మాత బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు ● నవ దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి ● సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా హాజరు ● వేడుకకు హాజరైన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

మిగతాది 2లో

# రైల్వే స్టేషన్లలో కలుషిత నీరు.. కాగ్ నివేదికతో రంగంలోకి దిగిన కేంద్రం

దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు అందిస్తున్న తాగునీరు సురక్షితం కాదని, ప్రమాదకర బ్యాక్టీరియా ఆనవాళ్లు ఉన్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక హెచ్చరించడంతో రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నేతృత్వంలో సీనియర్ అధికారులతో జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష అనంతరం, స్టేషన్లలో సురక్షితమైన తాగునీటిని అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రైల్వే బోర్డును ఆదేశించారు. ఈ సమస్యను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ, రైల్వే బోర్డు స్థాయిలో నేరుగా పర్యవేక్షించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా రైల్వే నెట్‌వర్క్‌లోని 20,000 ప్రదేశాలలో వాటర్ కూలర్లతో పాటు సమగ్ర ఫిల్టరేషన్, పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. స్టేషన్లలో "ట్యాంక్ టూ ట్యాప్" వాటర్ ఫిల్టరేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని, పాత నీటి ట్యాంకులను వెంటనే మార్చాలని ఆదేశించారు. నీటి నాణ్యత పరీక్షల నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, దీనిపై జవాబుదారీతనాన్ని స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. నీటి నాణ్యతకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ప్రజలకు




అందుబాటులో ఉంచి పారదర్శకత పాటించాలని కూడా ఆదేశాల్లో పేర్కొన్నారు.

**కాగ్ నివేదికలో కీలక అంశాలు**

దేశంలోని అన్ని జోన్ల పరిధిలో 512 నాన్-సబర్బన్ గ్రేడ్ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సేవలను కాగ్ అంచనా వేసింది. ఈ తనిఖీల్లో భాగంగా నాలుగు జోన్ల పరిధిలోని ఎనిమిది స్టేషన్లలోని వాటర్ కూలర్ల నుంచి సేకరించిన నీటి నమూనాలలో 'ఇ కొలి (ఎ. ఎశీశ్రీఱ)' బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా వల్ల ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, కిడ్నీ వైఫల్యం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. 'ఇ కొలి' బ్యాక్టీరియాను గుర్తించిన స్టేషన్లలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్, దక్షిణ రైల్వేలోని కోయంబత్తూర్, పాలక్కాడ్ జంక్షన్లు, మధ్య రైల్వేలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్, భీవండి రోడ్, కళ్యాణ్, లోనావాలా, తూర్పు రైల్వేలోని మధుపూర్ ఉన్నాయి. ఇదే నివేదికలో మరో కీలకమైన విషయాన్ని కాగ్ బయటపెట్టింది. సర్వే చేసిన 512 స్టేషన్లలో 458 స్టేషన్లు ప్రయాణికులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించడంలో విఫలమయ్యాయని పేర్కొంది. 2018 ఆగస్టు 31 నాటికే అన్ని స్టేషన్లలో ఈ సౌకర్యాలు కల్పించాలని రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అవి అమలు కాలేదని కాగ్ తన నివేదికలో స్పష్టం చేసింది. కాగ్ లేవనెత్తిన అన్ని అంశాలను పరిష్కరించి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే ప్రయత్నాల్లో భాగంగానే తాజా చర్యలు చేపట్టినట్లు రైల్వే శాఖ వెల్లడించింది.

# భోగాపురంలో దిగే తొలి విమానం ఇదే.. ప్రయాణికులకు గిఫ్టులు!

ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని అధికారులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 6 గంటలకు చెక్-ఇన్ హాల్‌లో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభిస్తారు. అనంతరం, తొలి ప్రయాణికులకు బోర్డింగ్ పాసులు అందజేసి, ఎయిర్‌లైన్స్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోనున్నారు. తొలి విమానాల్లో వచ్చిన ప్రయాణికులకు అధికారులు ప్రత్యేక రీతిలో స్వాగతం పలకనున్నారు. వారికి స్థానిక సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఏటికొప్పాక బొమ్మలు, ఫస్ట్-ఫ్లైట్ సర్టిఫికెట్లతో కూడిన గూడీ బ్యాగ్‌లను కానుకలుగా అందజేయనున్నారు. ఇదిలా ఉండగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 20 వరకు హై అలర్ట్ కొనసాగుతున్న నేపథ్యంలో విమానాశ్రయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలులో ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులు భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు.

**భోగాపురం నుంచి ఢిల్లీకి 14 విమానాలు**

విశాఖపట్నం నుంచి కార్యకలాపాలు సాగించే ఎయిరిండియా విమాన సర్వీసులన్నీ ఇకపై భోగాపురంలోని నూతన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నడవనున్నాయి. ఆగస్టు 17 నుంచి ఈ మార్పు అమల్లోకి వస్తుందని ఎయిరిండియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు ఎలాంటి గందరగోళం లేకుండా, పాత విశాఖ ఎయిర్‌పోర్ట్ కోడ్ ఌగ్నే కొత్త విమానాశ్రయానికి కూడా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేసింది. భోగాపురం నుంచి ఢిల్లీకి వారానికి 14 విమాన సర్వీసులను యథాతథంగా కొనసాగిస్తామని సంస్థ వెల్లడించింది. దీని ద్వారా తమ హబ్స్ మీదుగా కీలకమైన దేశీయ, అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణికులు సులభంగా చేరుకోవచ్చని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల మధ్య విమాన కనెక్టివిటీని మెరుగుపరిచేలా హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ నగరాలకు పలు రోజువారీ సర్వీసులను నడపనున్నట్లు తెలిపింది. కొత్త షెడ్యూల్ ప్రకారం, హైదరాబాద్ - భోగాపురం మధ్య రోజుకు రెండు విమాన సర్వీసులు నడుస్తాయి. బెంగళూరు - భోగాపురం మధ్య కూడా రోజుకు రెండు సర్వీసులు అందుబాటులో ఉంటాయి. అదనంగా సోమ, మంగళ, బుధ, గురు, శనివారాల్లో మరో రిటర్న్ సర్వీసును కూడా నడపనున్నారు. ప్రస్తుత ఏవియేషన్ టైమ్‌టేబుల్ ప్రకారం, ఈ కొత్త విమాన షెడ్యూల్ అక్టోబర్ 24 వరకు అమల్లో ఉంటుంది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన ఈ కొత్త విమానాశ్రయాన్ని ఆగస్టు 1న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. సుమారు 77,342 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఈ కొత్త టెర్మినల్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం అత్యాధునిక వసతులు కల్పించారు. ఇందులో 22 సంప్రదాయ చెక్-ఇన్ కౌంటర్లు, 18 సెల్ఫ్-బ్యాగేజ్ డ్రాప్ యూనిట్లు, అధునాతన స్క్రీనింగ్ వ్యవస్థలు, అత్యాధునిక బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సౌకర్యాలతో పాటు ఏడు ఏరోబ్రిడ్జ్‌లు ఉన్నాయి. ఇకపై ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌ను రక్షణ, పోలీసు అవసరాలు, వీఐపీల రాకపోకలు, షెడ్యూల్ లేని ప్రత్యేక విమానాల కోసం మాత్రమే వినియోగిస్తారని అధికారులు తెలిపారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్‌కు సేవలందించే ఈ విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో విమానయాన సేవలు మరింత విస్తృతం కానున్నాయి.

# తాను భారత్ తిరిగి రావడానికి స్ఫూర్తి కలిగించింది ఏమిటో చెప్పిన అభిజీత్ దీప్కే

బలమైన స్ఫూర్తిని నింపి, వారి గమనాన్ని నిర్దేశిస్తాయి. సరిగ్గా ఇలాంటి ఓ సంఘటనే కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే జీవితంలో చోటుచేసుకుంది. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటించిన 'స్వదేశ్' సినిమా తనను ఎంతగా ప్రభావితం చేసిందో, ప్రజాసేవ వైపు ఎలా నడిపించిందో ఆయన తాజాగా వెల్లడించారు. ఈ స్ఫూర్తితోనే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తన సొంతూరులో 'స్కూల్ ఠీక్ కరో' (పాఠశాలలను బాగుచేయండి) అనే ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో ఉన్న తన స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా బెంచీలు, తాగునీటి సరఫరా, కిటికీలు, మరుగుదొడ్ల వంటి కనీస వసతుల కొరతను ఆయన ఎత్తిచూపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తన అనుభవాలను పంచుకున్నారు. ***"చిన్నప్పటి నుంచి 'స్వదేశ్' సినిమా చూస్తూ పెరిగాను. ఆ సినిమాతో ఎంతగా ప్రేమలో పడ్డానంటే, ఇప్పటికి వందకు పైగా సార్లు చూసి ఉంటాను. అందులోని మోహన్ పాత్ర నన్ను ఎంతగానో కదిలించింది. అమెరికా నుంచి తిరిగొచ్చి సొంత గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనకు ఆ పాత్రే స్ఫూర్తి. సినిమాలో మోహన్, హరిదాస్ అనే వ్యక్తిని కలిసినప్పుడు, అతను కుటుంబాన్ని పోషించడానికి పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోతాడు. తిరుగు ప్రయాణంలో రైల్వే స్టేషన్‌లో ఓ చిన్న పిల్లవాడు బడికి వెళ్లకుండా నీళ్లు అమ్ముకోవడం చూసి మోహన్ కంటతడి పెడతాడు. ఆ దృశ్యం చూసిన ప్రతిసారీ నా కళ్లలోనూ నీళ్లు తిరిగాయి"*** అని దీప్కే ఉద్వేగంగా రాసుకొచ్చారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీప్కే చేపట్టిన నిరసన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆయన ఉద్యమ తీవ్రతకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇప్పుడు 'జంతర్ మంతర్ సీజన్ 2'లో భాగంగా దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలోని లోపాలను సరిదిద్దడమే లక్ష్యంగా ఈ 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమాన్ని చేపట్టారు. అమెరికా నుంచి తిరిగొచ్చి, సినిమాలోని మోహన్ పాత్రలాగే తన సొంత గ్రామానికి సేవ చేసే అవకాశం రావడం జీవితంలో ఒక వలయం పూర్తి కావడమేనని దీప్కే పేర్కొన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ప్రేమకు ఎల్లప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటానని, అర్థవంతమైన మార్పు కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# విజయవాడలో డీఎస్సీ టీచర్ల 'ఆత్మగౌరవ ర్యాలీ'..

ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి సుమారు 7,000 మందికి పైగా నూతన ఉపాధ్యాయులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్



స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ భారీ ప్రదర్శన, అంబేద్కర్ స్మృతివనం వరకు కొనసాగింది. "వైసీపీ విష ప్రచారం నశించాలి", "టీచర్ల ఆత్మగౌరవాన్ని కించపరచొద్దు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కష్టపడి చదివి, మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు సాధించామని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వ ఉద్యోగం సాధించామన్న కనీస సంతోషాన్ని వైసీపీ నేతలు తమ విష ప్రచారంతో దూరం చేస్తున్నారని వాపోయారు. తమ ప్రతిభను శంకించి, నియామకాలపై బురద జల్లడం వల్ల తాము, తమ కుటుంబ సభ్యులు మానసికంగా కుంగిపోతున్నామని తెలిపారు. ఇప్పటికే కర్నూలు, తిరుపతితో పాటు పలు జిల్లాల్లో ఇలాంటి నిరసన ర్యాలీలు నిర్వహించామని, అయినా వైసీపీ నేతల తీరు మారకపోవడం దారుణమన్నారు. తమపై విమర్శలు చేస్తున్న వారికి సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసనను నిర్వహించారు. తమపై విష ప్రచారం తక్షణమే ఆపాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

# యూఎస్‌లో ఆగని గన్ కల్చర్.. పార్కు, యూనివర్సిటీలో కాల్పులు

అమెరికాలో గన్ కల్చర్ మరోసారి పంజా విసిరింది. నిన్న ఒక్కరోజే కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో జరిగిన రెండు వేర్వేరు కాల్పుల



ఘటనల్లో ఒకరు మరణించగా, చిన్నారులతో సహా తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ వరుస ఘటనలు స్థానికంగా తీవ్ర భయాందోళనలకు కారణమయ్యాయి.

వివరాల్లోకి వెళితే.. కెంటకీ రాష్ట్రంలోని లెక్సింగ్‌టన్ నగరంలో ఉన్న చార్లెస్ యంగ్ పార్కులో శనివారం సాయంత్రం దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో నాలుగేళ్ల చిన్నారి, 14 ఏళ్ల బాలుడు, మరో ఇద్దరు పెద్దలు ఉన్నారని లెక్సింగ్‌టన్ పోలీస్ చీఫ్ లారెన్స్ వెదర్స్ తెలిపారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు లెక్సింగ్‌టన్ డౌన్‌టౌన్‌లో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, నిందితుల కోసం గాలింపు చేపట్టారు. అయితే, ఈ ఘటనకు సంబంధించి నిందితుల వివరాలను పోలీసులు ఇంకా వెల్లడించలేదు.

ఇదే తరహాలో వర్జీనియా స్టేట్ యూనివర్సిటీలోనూ శనివారం తెల్లవారుజామున కాల్పుల ఘటన చోటుచేసుకుంది. యూనివర్సిటీలోని ఓ రెసిడెన్స్ హాల్ వెలుపల జరిగిన ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే క్యాంపస్‌ను తాత్కాలికంగా లాక్‌డౌన్ చేశారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, మిగిలిన వారికి ప్రాణాపాయం లేదని యూనివర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ఘటన విద్యార్థుల్లో ఆందోళన నింపింది.

కాగా, కొద్ది రోజుల క్రితం బుధవారం జార్జియాలోని ఓ హైస్కూల్‌లో జరిగిన కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. వరుసగా విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో జరుగుతున్న ఈ కాల్పుల ఘటనలు అమెరికాలో తుపాకీ నియంత్రణ చట్టాలపై చర్చను మరోసారి తెరపైకి తెచ్చాయి.

# చర్లపల్లి నుంచి గోరఖ్‌పూర్‌కు కొత్త రైలు..

*(మొదటి పేజీ తరువాయి)*

అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ (22075/22076) రైలును ప్రవేశపెట్టనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ నాన్-ఏసీ సూపర్ ఫాస్ట్ రైలు సర్వీసులు 2026 అక్టోబర్ నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఈ రైలు (22075) చర్లపల్లి నుంచి గోరఖ్‌పూర్‌కు తన రెగ్యులర్ సర్వీసును అక్టోబర్ 2వ తేదీ (శుక్రవారం) నుంచి ప్రారంభించనుంది. ప్రయాణానికి సుమారు 32 గంటల 40 నిమిషాల సమయం పడుతుంది. తిరుగు ప్రయాణంలో గోరఖ్‌పూర్ నుంచి చర్లపల్లికి (22076) సర్వీసు అక్టోబర్ 4వ తేదీ (ఆదివారం) నుంచి మొదలవుతుంది. ఈ రైలు వారానికి ఒకసారి రెండు దిశల్లోనూ రాకపోకలు సాగిస్తుంది. ఆధునిక సదుపాయాలతో ప్రయాణం ఈ అమృత్ భారత్ రైలులో అత్యాధునిక సదుపాయాలు కల్పించారు. వేగవంతమైన ప్రయాణం కోసం పుష్-పుల్ టెక్నాలజీని ఉపయోగించారు. గంటకు 110 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. ఇందులో కేవలం జనరల్ అన్ రిజర్వ్‌డ్, స్లీపర్ క్లాస్ కోచ్‌లు మాత్రమే ఉంటాయి. ఇవి ఆధునిక నాన్-ఏసీ బోగీలు కాగా, ప్రతి సీటు వద్ద మొబైల్ చార్జింగ్ పాయింట్లు, సీల్డ్ గ్యాంగ్‌వేలు వంటి సౌకర్యాలు ఉన్నాయి. హైదరాబాద్-సికింద్రాబాద్ ప్రాంతం నుంచి ప్రారంభమవుతున్న ఆరవ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, తెలంగాణకు సేవలందిస్తున్న ఏడవ సర్వీస్ ఇది కావడం విశేషం. మార్గం, సమయాలు ఈ రైలు తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మీదుగా ప్రయాణిస్తుంది. తెలంగాణలోని కాజీపేట, పెద్దపల్లి, మంచిర్యాల స్టేషన్లలో ఆగుతుంది. అక్కడి నుంచి బల్హర్షా, నాగ్‌పూర్, ఇటార్సి, భోపాల్, ఝాన్సీ, కాన్పూర్ సెంట్రల్, లక్నో మీదుగా గోరఖ్‌పూర్ చేరుకుంటుంది. రైలు నెం. 22075 చర్లపల్లిలో ప్రతి శుక్రవారం రాత్రి 9:45 గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 6:25 గంటలకు గోరఖ్‌పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నెం. 22076 ప్రతి ఆదివారం ఉదయం 8:30 గంటలకు గోరఖ్‌పూర్‌లో బయలుదేరి, సోమవారం సాయంత్రం 5:00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ కొత్త సర్వీసుతో హైదరాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్ వెళ్లే వలస కార్మికులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.

# ప్రభుత్వాల సెన్సార్‌షిప్‌పై ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం..

*(మొదటి పేజీ తరువాయి)*

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కంటెంట్ తొలగింపు లేదా పరిమితులపై ప్రభుత్వాల నుంచి వచ్చే అభ్యర్థనలను యూజర్లకు మరింత స్పష్టంగా కనిపించేలా చేస్తామని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో ప్రభుత్వ జోక్యం, కంటెంట్ నియంత్రణ వంటి అంశాల్లో పారదర్శకతను పెంచే ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. ఈ కొత్త మార్పుల గురించి ఎక్స్‌లో పోస్ట్ చేసిన మస్క్, "ప్రభుత్వాలు కోరిన ఏ సెన్సార్‌షిప్ అయినా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తుంది" అని తెలిపారు. దీని ప్రకారం, ఏ ప్రభుత్వ ఏజెన్సీ పోస్టులను తొలగించాలని కోరింది, ఏ ఖాతాలపై పరిమితులు విధించాలని అడిగింది వంటి వివరాలను యూజర్లు నేరుగా చూడగలుగుతారు. వీలైతే, ఆ అభ్యర్థనల వెనుక ఉన్న చట్టపరమైన కారణాలు లేదా సమర్థనలను కూడా వెల్లడించనున్నట్లు ఎక్స్ తెలిపింది. ఎక్స్‌ను కొనుగోలు చేసినప్పటి నుంచి ఆన్‌లైన్ కంటెంట్‌ను ఎలా నియంత్రిస్తున్నారు, ర్యాంక్ ఇస్తున్నారు అనే విషయాల్లో యూజర్లకు పూర్తి పారదర్శకత ఉండాలని మస్క్ బలంగా వాదిస్తున్నారు. ఈ తాజా నిర్ణయం కూడా ఆయన విస్తృత లక్ష్యాల్లో భాగమే. ఇదిలా ఉండగా, క్రిప్టో బ్రీఫింగ్ నివేదిక ప్రకారం, మస్క్ యాజమాన్యంలో ఎక్స్.. ప్రభుత్వాల నుంచి వచ్చిన టేక్‌డౌన్ అభ్యర్థనలను 83 శాతం నుంచి 98.8 శాతం వరకు అమలు చేసింది. ఇది పాత యాజమాన్యం కంటే అధికం కావడం గమనార్హం. కేవలం ప్రభుత్వ అభ్యర్థనలకే పరిమితం కాకుండా, తమ రికమండేషన్ అల్గారిథమ్‌లను కూడా ఎక్స్ పారదర్శకంగా ఉంచుతోంది. టెక్నాలజీలోని కొన్ని భాగాలను ఓపెన్-సోర్స్ చేయడం ద్వారా, ఏ పోస్టులను ప్రమోట్ చేస్తున్నారు, వేటిని తగ్గించి చూపుతున్నారు అనే అంశాలపై పరిశోధకులకు, యూజర్లకు స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. మొత్తం మీద, కంటెంట్ నియంత్రణలో యూజర్లకు మరింత స్పష్టమైన సమాచారం అందించడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది.

# నేడు నుంచి ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు..

సంబంధిత మంత్రుల నుంచి సమాధానాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై చర్చించడం, తమ నియోజకవర్గాల వాణిని వినిపించడం శాసనసభ్యుల బాధ్యత అని, జగన్ తో సహా వైసీపీ ఎమ్మెల్యేలందరూ సభకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో, అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు చెల్లించాలని స్పీకర్ ప్రశ్నించారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించి, తగిన చట్టం తీసుకురావాలని కూడా ఆయన సూచించడం గమనార్హం. మండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం: జగన్

అసెంబ్లీని బహిష్కరిస్తున్నప్పటికీ, శాసనమండలిలో ప్రజా సమస్యలపై గళం విప్పాలని వైసీపీ నిర్ణయించింది. పార్టీ శాసనసభ్యులతో ఇటీవల సమావేశమైన ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్, ఈ మేరకు ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్ష గొంతు నొక్కేందుకే చంద్రబాబు ప్రభుత్వం తమకు ఎల్‌ఓపీ హోదా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. మండలిలో పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని ఉపయోగించుకుని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని జగన్ సూచించారు. మెగా డీఎస్సీ-2025పై చర్చించాలని ఆదేశించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుమారుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రమేయంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేయాలని పార్టీ సభ్యులకు సూచించారు. దాదాపు 13 త్రైమాసికాలుగా పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.9,100 కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ.3,300 కోట్లను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ అంశాలను కూడా మండలిలో బలంగా ప్రస్తావించాలని జగన్ స్పష్టం చేశారు. దీంతో, అసెంబ్లీలో చర్చ ప్రశాంతంగా సాగినా, శాసనమండలిలో మాత్రం అధికార, విపక్షాల మధ్య వాడివేడి వాతావరణం నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి.

# బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం

ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ కుమార్తె జనని-సూర్యతేజ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా హాజరయ్యారు. వేడుకలో బండ్ల గణేశ్ కుటుంబసభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు. వారంతా నూతన దంపతులను అభినందించి, ఆశీర్వదించారు. ప్రముఖుల రాకతో వివాహ ప్రాంగణం కోలాహలంగా మారింది. బండ్ల గణేశ్ ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తూ కనిపించారు.

# హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు

వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, బండ్ల గణేశ్ కుటుంబానికి శుభాకాంక్షలు



తెలిపారు. కాగా, తన కుమార్తె పెళ్లి వేడుకకు చంద్రబాబు సతీసమేతంగా రావడం పట్ల బండ్ల గణేశ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఓ దశలో ఏడ్చేశారు. దాంతో పక్కనే ఉన్న సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఆయనను ఊరడించారు. కాగా, వరుడు సూర్యతేజ సీఎం చంద్రబాబు-నారా భువనేశ్వరిల చేతులమీదుగా తాళి అందుకుని వధువు మెడలో మంగళసూత్రధారణ చేయడం విశేషం. బండ్ల గణేశ్ కు సినీ, రాజకీయ రంగాల్లో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో, ఈ వివాహ వేడుకకు ఇరు రంగాలకు చెందిన నాయకులు, నటీనటులు, నిర్మాతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారి రాకతో వివాహ ప్రాంగణం సందడిగా మారింది. అతిథులను బండ్ల గణేశ్ దంపతులు సాదరంగా ఆహ్వానించి, వారి బాగోగులు చూసుకున్నారు. ఈ వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# కానాల సుబ్రహ్మణ్య స్వామి

## ఆలయంలో వైభవంగా నాగులచవితి వేడుకలు.

పోటెత్తిన భక్తజనం, పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండలం కానాల గ్రామంలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు నంద్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

ఆలయ ప్రాంగణంలో వెలసిన నాగేంద్రస్వామి పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి, చలిమిడి, వడపప్పు, నైవేద్యాలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. సుబ్రహ్మణ్య స్వామివారి దివ్య దర్శనం చేసుకున్న తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా స్వామివారిని వేడుకున్నారు.

## డాక్టర్ సర్దార్ గౌతు లచన్న జయంతి సందర్బంగా నంద్యాల జిల్లా పోలీసు కార్యలయం నందు

### చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు .

- జాతీయ స్వాతంత్రోద్యమ యోధుడు ఆంధ్ర రైతోధ్యమ రధ సారథి బడుగు బలహీన వర్గాల నాయకుడు..



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకొని ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో శ్రీకాకులం జిల్లాలో గౌతు లచ్చన్న ప్రజలందరికీ దిక్సూచిగా నిలిచారు.గౌతు లచ్చన్న ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలబడ్డ మహనీయుడు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం."దేశ స్వాతంత్ర్యం కోసం మాత్రమే కాక, రైతు--కూలీల సంక్షేమం కోసం చేసిన పోరాటం గౌతు లచ్చన్న గారి మహోన్నత యక్తి అని కొనియాడారు.

గాంధీ సిద్ధాంతాలను, మార్గాలను ఆదర్శాలను ఆకర్షితుడై స్వాతంత్ర పోరాటంలో భాగంగా అనేక ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారని నిజాయతి పరుడైన మంచి రాజకీయ నాయకుడిని అనేక మార్లు లోక్ సభకు ఎన్నికయ్యారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీతో పాటు సురేష్ ,బాబు, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భరతభూమిపై జన్మించిన కుక్క కూడా దేశానికి సేవ చేస్తుంది.



పల్లె వెలుగు జమ్మూ కాశ్మీర్.:- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, వీరత్వానికి గుర్తింపుగా సత్కరించబడిన ఏకైక ఆర్మీ డాగ్ టైసన్. 2026 ఫిబ్రవరిలో, జమ్మూ కశ్మీర్‌లోని కిష్త్వార్ ప్రాంతంలోని 2 పారా స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన ఆర్మీ డాగ్ టైసన్, కఠినమైన కొండ ప్రాంతాల్లో దాక్కున్న ఉగ్రవాదులను మొదటగా గుర్తించింది. టైసన్ ఆ ఉగ్రవాదులు నక్కిన ప్రదేశం వైపు ముందుకు సాగుతుండగా, టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో టైసన్ కాలికి బుల్లెట్ తగిలింది. అయినా టైసన్ ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదు. గాయాన్ని లెక్కచేయకుండా ముందుకే కదిలింది. టైసన్ చూపిన ధైర్యం వల్ల మన సైనిక బృందం ఉగ్రవాదుల ఆచూకీని గుర్తించగలిగారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు కరడు గట్టిన ఉగ్రవాదులను మన వీర సైనికులు హతమార్చారు. 2026 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, దేశసేవలో చూపిన అసమాన ధైర్యసాహసాలకు గుర్తింపుగా మన నాలుగు కాళ్ల సైనికుడు టైసన్ కు " మెన్ టైన్ -డిస్ ప్యాచెస్" పురస్కారంతో గౌరవం లభించింది. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఈ వీర టైసన్ సెల్యూట్ చేద్దాం.

## వివాహ వేడుకల్లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

తెలంగాణ బ్యూరో, : తెలుగు సినీ నిర్మాత బండ్ల గణేష్ కుమార్తె వివాహ వేడుకకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరయ్యారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జేఆర్సీ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న గవర్నర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కొంపల్లిలోని ఆస్పేషియస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన డాక్టర్ బి. కల్యాణ్ చక్రవర్తి కుమారుడు చిరంజీవి అభయ్ చక్రవర్తి -సురక్షిత ల వివాహ వేడుకలకు గవర్నర్ హాజరయ్యారు. నూతన వధూవరులను గవర్నర్ ఆశీర్వదించారు.

# ఈర్నపాడులో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 16:నంద్యాల జిల్లావ్యాప్తంగా ముందస్తు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి సుస్మిత రంగనాథన్ సూచనలతో బండిఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ తమ సిబ్బందితో కలిసి ఈర్నపాడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

గ్రామంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తి వద్ద 10 క్వార్టర్ మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే నంబర్ ప్లేట్లు లేని సుమారు 10 ద్విచక్ర వాహనాలను గుర్తించారు. వాటికి సంబంధించిన వివరాలను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

గ్రామ ప్రజలతో అవగాహన సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, సైబర్ నేరాలు, లోన్, యాప్ మోసాలు తదితర వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఓ టి పి లు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు.

గ్రామాల్లో ఏర్పాటు చేసిన సి సి కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను గుర్తించడంలో సి సి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల భద్రత కోసం ఇటువంటి కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

# తాగునీటి పైప్‌లైన్ లీకేజీ..

## కలుషిత నీటితో అనారోగ్యం పాలువుతున్న 2వ వార్డు ప్రజలు!

- ☛ఆరు నెలలుగా నరకం చూస్తున్నా పట్టించుకోని అధికారులు
- ☛వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన బాటపడతామని ప్రజల హెచ్చరిక

పల్లె వెలుగు -ప్యాపిలి ప్యాపిలి పట్టణంలోని 2వ వార్డులో గత ఆరు నెలలుగా తాగునీటి పైప్‌లైన్ తీవ్రంగా లీక్ అవుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ?పైప్‌లైన్ పగిలిపోవడంతో ఆ రంధ్రాల గుండా మురుగునీరు, కలుషిత నీరు లీక్ అవుతున్న తాగునీటిలో కలసిపోతున్నాయి. ఈ కలుషిత నీటినే తాగాల్సి రావడంతో వార్డులోని ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు తరచూ వాంతులు, విరోచనాలు, ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. గత 6 నెలలుగా ఈ సమస్యపై పంచాయతీ ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు కేవలం సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప,లీకేజీని అరికట్టేందుకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టడం లేదు." 2వ వార్డు నివాసితులు



ఆరు నెలలుగా మంచినీరు వృథాగా పోవడంతో పాటు మురుగునీరు కలసి రోగాల బారిన పడుతున్నామని వార్డు ప్రజలు వాపోతున్నారు.?ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 2వ వార్డులో పగిలిన తాగునీటి పైప్‌లైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి,



స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని స్థానికులు కోరుతున్నారు. నిర్లక్ష్యం వీడి సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే వార్డు ప్రజలందరినీ సమీకరించి అధికారుల వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వికసిత భారత్ కు ఆలంభణ కావాలి

పల్లె వెలుగు:మొదటి ధారబి స్వదేశీ తయారీమన దేశంలోనే వస్తువు తయారీ పెరగాలి మేకిన్ ఇండియా పేరు ప్రపంచమంతా మోగాలి.చిన్న వస్తువుల నుండిపెద్ద యంత్రాల వరకు భారతీయ ముద్రతోనవ చరిత్రను రాయాలి.కాస్ట్ క్వాలిటీల్లో ప్రపంచ మార్కెట్ ను శాసించాలి.రెండవ ధారబి రైతు సంక్షేమం ఆహార ఉత్పత్తులు పండించే రైతన్నకు అండగాఫుడ్ ప్రాసెసింగ్లో విప్లవం రావాలి.మన మిల్లెట్స్ సుగంధ ద్రవ్యాలు పండ్లు ప్రపంచ దేశాల ఆకలితీర్చే వైభవం రావాలి.పోలం నుండి మార్కెట్ దాకా

ప్రగతి పరుగులు తీసి భారతీయ రుచులు జగమంతా నిండాలి.సరికొత్త ఆహార సామ్రాజ్యాన్ని నెలకొల్పాలి

మూడవ ధార సాంకేతికతడఆవిష్కరణలు కంప్యూటర్లు ఏ ఐ క్వాంటమ్ రోబోటిక్స్ రంగాల్లో దూసుకుపోయే మేధోశక్తి పెరగాలి.డేటా సెంటర్లలో డిజిటల్ రంగాల్లో మన యువత ముందడుగు వేయాలి.డిజిటల్ విప్లవానికి యువత సారథి గా ఎదగాలి.సెమీకండక్టర్ లు తయారీలో

దేశం అగ్రగామిగా నిలవాలి .కొత్త పరిశోధనలతో సరికొత్త ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచ సాంకేతిక వేదికపై

భారత కీర్తి వెలగాలి.నాల్గవ ధార బిగతి శక్తి గతి శక్తి అనుసంధానం ఆధునిక రహదారులువేగవంతమైన రైళ్ళు రావాలి దేశం నలుమూలల రవాణా సౌకర్యం పెరగాలి.సమయం దూరం తగ్గించే మౌలిక వసతులతో ప్రగతి ప్రయాణం వేగంగా సాగిపోవాలి

ఐదవ ధారబి రక్షణ శక్తిమనఆయుధాలు మనమేతయారు చేసుకోవాలి.రక్షణ రంగంలో దేశం ఆత్మ నిర్భరత సాధించాలి.ఆధునిక డ్రోన్లు సరికొత్త సాంకేతిక బలంతో శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించాలి.సైబర్ సెక్యూరిటీ బలంతో అజేయ శక్తిగా భారత్

నిలవాలి.ఆరవ ధార బిగ్రీన్డ బ్లూ ఎకనామిగ్రీన్ హైడ్రోజెన్ పునరుత్పాదక

ఇంధనంతో పర్యావరణాన్ని రక్షించాలి.ప్రకృతి కాపాడు కుంటూనే సంపదను పెంచాలి. గ్రీన్ ఎనర్జీ సోలార్ పవర్ తో ఇంధన లోటు తీర్చాలి.సముద్రతీరాలను సాగర

సంపదను వాడుకుంటూ సుస్థిర మైన భవిష్యత్తుకు పునాదులు వేయాలి.సముద్రతీరల అభివృద్ధి బ్లూ ఎకానమీ తో సాగర సంపదను

పెంచాలి.ఏడవ దార బిభారత సంస్కృతి స్టార్ట్ పవర్ యోగ ఆయుర్వేదం ఆధ్యాత్మికతతో ప్రపంచ

ధేశాల ఆరోగ్యం పెంచాలి.మన హస్త కళలు సంస్కృతిమన కలలు సృజనాత్మకత సినిమాలు ఆరోగ్య సంరక్షణ క్రీడలు పర్యాటక రంగంలో ముందుకు సాగాలి.జగమంతా

విస్తరించాలిభారతీయ జీవన విధానమే శాంతి సందేశంగా విశ్వమంతా గుర్తింపు పొందాలి

కోటి మందికి ఏఐ లో శిక్షణ

భారత దేశం కృత్రిమ మేధస్సు

ప్రపంచానికి నాయకత్వం

వహించాలన్న దేశ ప్రధాని

మోడీ ఆకాంక్షలు నెరవేర్చడం

పౌరసమాజం బాధ్యతగా

చేబడుదాం.వికసిత భారత్ లక్ష్య

సాధనా యజ్ఞంలో సంపూర్ణ భాగస్వాములమౌదాంభారత్ ను విశ్వ గురువు స్థాయికి చేర్చుదాం.ఈ ఏడు ధారలు పరస్పరంముడివడిన సమష్టి శక్తులు.ఈ ఏడు దారల కలయికే వికసిత భారత్ కుఆలంబన వికసిత భారత నిర్మాణం ప్రతి ఒక్కరిసామాజిక బాధ్యత చేయి చేయి కలుపుదాం దేశం కోసం శ్రమిద్దాం2047నాటికి స్వర్ణ భారత్ ను ఆవిష్కరిద్దాం నవ భారత జెండాను విశ్వశిఖరాన ఎగిరేద్దాం.(ఎర్రకోట బురుజులపై ఎగిరిన జండా సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చాటిన నవభారత సంకల్పం .2047 నాటికి వికసిత భారత లక్ష్యసాధనకు "సప్తదారల" రూపంలో కొత్త విధానాన్ని ప్రకటించిన సందర్భంగా స్పందిస్తూ రాసిన కవిత )నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరంమాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి రచయిత కాలమిస్ట్

హైదరాబాద్.



# నంద్యాలలో గుర్తుతెలియని ముగ్గురు దుండగులు ఒక వ్యక్తిపై దాడి..

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణంలో గాంధీచౌక్ సర్కిల్ దగ్గర నిన్న రాత్రి 10:30 నిమిషాల సమయంలో మెడికల్ షాప్ లో పనిచేస్తున్నటువంటి ఎన్ మనోజ్ కుమార్ అనే వ్యక్తి తన డ్యూటీ ముగించుకొని వెళ్లే సమయంలో గుర్తుతెలియని ముగ్గురు దుండగులు వచ్చి అతనిని ఆపి నీ బైక్ ర్యాపిడో నే కదా మేము ర్యాపిడో బుక్ చేయకుండానే నీకు డబల్ అమౌంట్ ఇస్తాము మా బైక్ చెరువు కట్ట దగ్గర ఉన్న నంద్యాల పబ్లిక్ స్కూల్ దగ్గర పెట్రోల్ లేక ఆగిపోయింది మమ్మల్ని అక్కడికి డ్రాప్ చేయమని అడిగారంట .అందుకు అతను సరే తీసుకెళ్తాను అని అంగీకరించాడు. ఎందుకంటే అతను పార్ట్ టైం లో రాపిడో కూడా నడిపేవాడు. అలాగే అని వాళ్ళని ఎక్కించుకొని తీసుకెళ్తూ ఉండగా నంద్యాల పబ్లిక్ స్కూల్ దగ్గరకు వచ్చాక వాళ్ళు అతనిని పొలాల్లోకి తీసుకెళ్లి రాయి తీసుకుని తల మీద బలంగా కొట్టి గుండెల మీద గుద్ది స్పృహ కోల్పోయే అంతగా కొట్టి మరలా లేపి అతనిని నువ్వు ఎవరికైనా కాల్ చేసి ఇప్పటికిప్పుడు మాకు రెండు లక్షలు తెప్పించమని అన్నారు .వెంటనే అతను ఒక ముగ్గురికి కాల్ చేసి నాకు అర్జెంటుగా 2 లక్షలు డబ్బులు కావాలి అని అడుగగా వాళ్లు అందరూ మా దగ్గర లేవు మా దగ్గర లేవు అని అన్నారు .అందుకు వాళ్లు ఇతనితో పని అయ్యేలాగా లేదు అని అతని మొబైల్లోని సిమ్ తీసి పక్కన పడేసి అతనిని ఇంకా బాగా రక్తం వచ్చేలాగా కొట్టి తల పగలగొట్టి అక్కడ నుంచి పరారయ్యారు . అప్పుడు అతను ఒంటినిండా గాయాలతో,రక్తపు మడుగుల్లో పొలాల్లో నుండి చిన్నగా లేచి నంద్యాల పబ్లిక్ స్కూల్ దగ్గరికి వచ్చి అక్కడ ఒక వాచ్మెన్ దగ్గర నుండి ఫోన్ తీసుకొని తన స్నేహితుడికి కాల్ చేశాడు. వెంటనే అతని స్నేహితులు వచ్చి అక్కడనుండి అతనిని తీసుకెళ్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చడం జరిగింది. అతనికి భార్య , ఒక కుమారుడు ఉన్నారు. అతని భార్య, తల్లి భయ భ్రాంతులకు గురై కన్నీరు పెడుతూ అతని తల్లి నా కొడుకు అమాయకుడు ఎవరి జోలికి వెళ్ళడు ఎవరితో ఎక్కువ మాట్లాడడు అలాంటిది నా కొడుకుని ఇలా కొట్టి చంపేస్తే మాకు దిక్కెవరు అని కన్నీరు మున్నీరయ్యారు . తాలూకా పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి ఉన్నట్లు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతలిమచ్చలేని నాయకుడు

**ప్యాపిలిలో ఘనంగా శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి 106వ జయంతి వేడుకలు..... టీడీపీ నాయకులు**





పల్లె వెలుగు - ప్యాపిలి: ప్రజల గుండెల్లో కిరస్థాయిగా నిలిచిన మహానేత ? మచ్చ లేని నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నాయకులు కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని అన్నారు. 106వ జయంతి వేడుకలను ప్యాపిలి పట్టణంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కోట్ల కుటుంబ అభిమానులు వేడుకలను పండగ వాతావరణంలో జరుపుకున్నారు.పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వారు మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన అందించిన సమర్థవంతమైన పాలన, రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి చేసిన సేవలు ఎప్పటికీ మరవరానివని పేర్కొన్నారు. శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విగ్రహానికి నివాళులర్పిస్తూ నాయకులు, అభిమానులు చేసిన జై కోట్ల జై జై కోట్ల నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో రాంమోహన్, నాగేంద్ర, చల్లా వీరా, దీపు, ప్రిన్సిపాల్ మధు, రమేష్, వెంకటేష్, బర్మా శ్రీధర్, ఎస్కే వలి, అక్బర్, ప్రతాప్ రెడ్డి, డిష్ శ్రీను, పుల్లయ్య, సుధాకర్, రాజు, బాలకృష్ణ, పరమేష్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలి.

**☛రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వారికి పోలీసుల కౌన్సిలింగ్.**

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారిపై నిరంతరం నిఘా ఉంచడంతోపాటు వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని, సమాజంలో బాధ్యతాయుతమైన మంచి పౌరులుగా మెలగాలని సూచించారు.అదేవిధంగా వారి కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి, భవిష్యత్తు లక్ష్యాలు తదితర అంశాలపై వారితో మాట్లాడి, నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనం సాగించాలని సూచించారు.

యువతను నేరాల వైపు ప్రోత్సహించడం, వివాదాల్లో పాల్గొనడం, బెదిరింపులకు పాల్పడడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.





ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ...పోలీసులు ఇచ్చిన సూచనలను బేఖాతరు చేసి ఎవరైనా తిరిగి చట్టవ్యతిరేక లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత నేరచరిత్రను పక్కనపెట్టి ఇకపై సత్ప్రవర్తనతో జీవిస్తూ కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ జీవితాలను మార్చుకోవాలని సూచించారు. నేర నియంత్రణతో పాటు నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారిలో మార్పు తీసుకురావడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## శకటాల ప్రదర్శనలో పురపాలక శాఖకు ప్రథమ బహుమతి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో :స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ శాఖల శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మొత్తం 20 శాఖలకు చెందిన శకటాలను ప్రదర్శించగా, వ్యవసాయ శాఖతో పాటు నంద్యాల పురపాలక సంఘం శకటం ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న మాట్లాడుతూ, 20 శకటాల ప్రదర్శనలో నంద్యాల పురపాలక శాఖ శకటం ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణం పురపాలక సిబ్బంది సమష్టి కృషి, అంకితభావమేనని పేర్కొన్నారు. శకటం రూపకల్పన నుంచి ప్రదర్శన వరకు సిబ్బంది ఎంతో ఉత్సాహంతో పనిచేశారని అభినందించారు. ప్రథమ బహుమతి సాధించిన పురపాలక శాఖ సిబ్బందిని అధికారులు, ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో ఎం.ఈ. నాగభూషణం రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణిబాయి, డీఈలు పవన్ కుమార్, రసూల్, శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, రెవెన్యూ అధికారి వెంకటరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, టౌన్ ప్లానింగ్ సర్వేయర్ కేశవరెడ్డి, ఏఈలు తదితరులు పాల్గొన్నారు. ---------------------



## నేడు కర్నూలు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా ష్ట్రజూం://వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## మహానంది మండలంలో నాగుల చవితి వేడుకలు





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గ్రామాల్లో నాగుల చవితి పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే మండలంలోని గాజులపల్లె, ఆర్ఎస్ గాజుల పల్లె గ్రామాల్లోని శివాలయం, మల్లెలమ్మ, రామాలయం ఆలయాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. నోముల దారాలు, నువ్వులు, చలి పిండి తయారు చేసుకుని పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి నూలు దారంతో పుట్టకు చుట్టి నోము చీర నాగుల పుట్టవద్ద పెట్టి పూజలు చేశారు.పుట్టలో పాలు పోసి ప్రదక్షిణలు చేశారు. నైవేద్యాలు, చీరలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పలు ఆలయాల వద్ద భక్తుల రద్దీ నెలకొంది.

## నంద్యాలలో ఘనంగా నాగులచవితి వేడుకలు.

**-పుట్టలకు పోటెత్తిన భక్తజనం.. పాలు పోసి ప్రత్యేక పూజలు.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల





పట్టణంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నాగుల పుట్టలతో పాటు వివిధ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోదండరామాలయం లో. చెరువు కట్ట, పాలిటెక్నిక్ కళాశాల సమీపం, ఎస్బీఐ కాలనీ, ఎంజీఓస్ కాలనీ, బస్టాండ్ ప్రాంతం, బొమ్మలసత్రం తదితర ప్రాంతాల్లోని నాగుల పుట్టల వద్ద భక్తులు పూజలు చేసి పాలు పోశారు. చలిమిడి, వడపప్పు, పండ్లు తదితర నైవేద్యాలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని నాగేంద్రస్వామిని ప్రార్థించారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో నాగులచవితి వేడుకలు వైభవంగా జరిగాయి. నంద్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలోని నాగేంద్రస్వామి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు పోశారు.

# విశ్వకర్మల మీటింగ్ అర్ధాంతర వాయిదాపై భగ్గుమన్న 'ఓం శ్రీ విరాట్ విశ్వకర్మ యువజన సంఘం'

**రాష్ట్రస్థాయి సమావేశాలను విజయవాడలో నిర్వహిస్తే బహిష్కరిస్తాం: కర్నూలు సంఘం నేతల హెచ్చరిక**
**పేద, మధ్యతరగతి విశ్వకర్మల మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో విశ్వకర్మల సంక్షేమం, నూతన కమిటీ, నాయకుల ఎన్నిక కోసం విజయవాడలో ఆదివారం (ఆగస్టు 16) ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఎలాంటి సరైన కారణాలు తెలపకుండా అర్ధాంతరంగా వాయిదా వేయడంపై కర్నూలు 'ఓం శ్రీ విరాట్ విశ్వకర్మ యువజన సంఘం (రి.నెం. 302/2023)' తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కుట్రపూరితంగానే ఈ సమావేశాన్ని రద్దు చేశారని సంఘం ప్రతినిధులు మండిపడ్డారు.

ఈ సందర్భంగా యువజన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంతోమంది పేద, మధ్యతరగతి విశ్వకర్మలు ఎన్నో ఆర్థిక వ్యయ ప్రయాసలకోర్చి విజయవాడకు ప్రయాణమైన తరుణంలో, ఆఖరి నిమిషంలో వాయిదా వేయడం వల్ల తీరని అసౌకర్యానికి గురై తిరుగు ప్రయాణం కావాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన వారి తీరుపై వారు నిప్పులు చెరిగారు.

రాష్ట్ర నాయకత్వ తీరును నిరసిస్తూ కర్నూలు నగర కేంద్రంగా సంఘం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇకపై ఏ రాష్ట్రస్థాయి సమావేశమైనా రాయలసీమ ముఖద్వారమైన కర్నూలు నగరంలో నిర్వహిస్తే మాత్రమే తాము హాజరవుతామని, అలా కాకుండా భవిష్యత్తులో విజయవాడలో నిర్వహించే అన్ని రాష్ట్రస్థాయి సమావేశాలను సంపూర్ణంగా బహిష్కరిస్తామని వారు స్పష్టం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం కులస్తుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.

# సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి అత్యాధునిక అంబులెన్స్ ప్రారంభం.

**ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పద్మావతి నగర్ లో స్టేడియం దగ్గరలో ఉన్న సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి లో దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రారంభించిన మూడు రోజుల నవజాత శిశువులు, చిన్నపిల్లల ఉచిత వైద్య శిబిరం ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్ లు 200 మంది శిశువులను, చిన్న పిల్లలను పరీక్షించి ఒక్కొక్కరికి 2,500 రూపాయలు విలువచేసే శిశువుల వినికిడి పరీక్షలు, పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల స్క్రీనింగ్ ఉచితంగా చేశారు.

ఈ సందర్భంగా సూర్యన్ చిన్నపిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో నవజాత శిశువులు,చిన్నపిల్లల కోసం అత్యవసర చికిత్స అందించే అత్యాధునిక అంబులెన్స్ ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు ప్రారంభించారు. అంబులెన్స్ లో ట్రాన్స్ పోర్ట్ వెంటిలేటర్ ను నంద్యాల గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నయన్ బాబా, డాక్టర్ సునీత్ లు మాట్లాడుతూ ప్రసవం తర్వాత ఆసుపత్రుల నుండి చిన్నపిల్లల ఆసుపత్రికి తీసుకువచ్చే సమయంలో చికిత్స అందిస్తూ తీసుకురావడానికి, దారిలో సమస్యలు వస్తే అవసరమైతే వెంటిలేటర్ అమర్చడానికి అనుగుణంగా అంబులెన్స్ ని రూపొందించామని, ఈ అంబులెన్స్ ద్వారా నంద్యాల జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి తీసుకువచ్చే విధంగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్, ఆస్పత్రి డైరెక్టర్లు నాగ కుమార్, సుధాకర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మహాశిల్పి బాల వీరాచారి(1926-2026) శతజయంతి వేడుకలు

**● బాలా వీరాచారి వీరమ్మ తనియులుగా జన్మించడం ● పూర్వజన్మ సుకృతం ● శిల్పి రవీంద్ర చారి ● ప్రపంచ దేశాలకు శిల్పుల నైపుణ్యాన్ని తెలియపరిచిన ఘనుడు శిల్పచారి బాల వీరాచారి**



ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 16 పల్లె వెలుగు ఆళ్లగడ్డపట్టణంలోని శ్రీ శారద శిల్పకళా మందిరంలో ఆదివారం ఒక మహా చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆళ్లగడ్డ శిల్పకళలకు ఆధ్యుడైన స్వర్గీయ దుర్గడ్డ బాల వీరాచారి వీరమ్మ దంపతుల విగ్రహ ఆవిష్కరణతో పాటు ఆయన శతజయంతి ఉత్సవాలు (1926– 2026) ఆయన కుమారుడు శారద శిల్పకళా మందిరం వ్యవస్థాపకుడు శిల్పి దురుగడ్డ రవీంద్ర ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఆళ్లగడ్డ లోని శ్రీ శారద శిల్పకళా మందిరం ఆవరణలో మహా శిల్పి దురుగడ్డ బాల వీరాచారి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారులు డి. రామకృష్ణమాచార్యులు, రవీంద్ర చారి తమ తల్లితండ్రుల విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహా శిల్పి స్వర్గీయ బాల వీరాచారి పెద్ద కుమారుడు రామకృష్ణమాచార్యులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తమ తండ్రి బాల వీరాచారి ఆళ్లగడ్డ లో శిల్ప కళల అభివృద్ధి కి విశేష కృషి చేశారని కొనియాడారు. గుంప్రమానిదిన్నే గ్రామంలో 1926 లో తమ తండ్రి జన్మించినట్లు తెలిపారు.



తమ తండ్రి బాల వీరాచారి ఆళ్లగడ్డలో శిల్పకళలకు ప్రాణం పోశారని ఈ రోజు ఎన్నో కుటుంబాలు శిల్పకళలతో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఆయన తమ హయాంలో ఎన్నో అవార్డులు అందుకున్నారని, 1984వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు శ్రీ శారద శిల్పకళా మందిరాన్ని సందర్శించి బాలవీరచారి ప్రతిభ ను కొనియాడారని తెలిపారు. సావిత్రి భువనేశ్వరి ,శేఖరాచారి దంపతులు పాల్గొన్నారులి పాత్రికేయులను షార్ట్ ఫిలిం దర్శక బృందాన్ని రవీంద్ర చారి దంపతులు ఘనంగా సన్మానించారు




షార్ట్ ఫిలిం ఆవిష్కరణ స్వర్గీయ బాల వీరాచారి జీవిత చరిత్ర, విశేషాలతో డైరెక్టర్ బైరం లక్ష్మీ శేఖర్ శేఖర్ తెరకు ఎక్కించిన షార్ట్ ఫిలిం ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ దురుగడ్డ వంశ కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవకు గుర్తింపు.. వార్డెన్ ఎల్లమ్మకు అవార్డు

**-విద్యార్థినుల సంక్షేమమే ధ్యేయం..**



ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం వార్డెన్ ఎల్లమ్మ తన విధి నిర్వహణలో చూపిన అంకితభావం, విద్యార్థినుల సంక్షేమం కోసం అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. వసతి గృహంలోని విద్యార్థినుల సంక్షేమం, క్రమశిక్షణ, పరిశుభ్రతతో పాటు వారికి అవసరమైన సౌకర్యాల కల్పనలో వార్డెన్ ఎల్లమ్మ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన అధికారులు ఉత్తమ సేవ అవార్డుకు ఎంపిక చేశారు.మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా వార్డెన్ ఎల్లమ్మ ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను మంత్రి, కలెక్టర్, ఎస్పీ అభినందించారు. తన సేవలను గుర్తించి అవార్డు అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఎల్లమ్మ తెలిపారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థినుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. వార్డెన్ ఎల్లమ్మకు ఉత్తమ సేవ అవార్డు లభించడంపై వసతి గృహ సిబ్బంది, విద్యార్థినులు, పలువురు అభినందనలు తెలిపారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు.



రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరంతోపాటు పలు గ్రామాలలో ఆదివారం నాగుల చవితి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రుద్రవరంలోని వ్యవసాయ కార్యాలయం సమీపంలో ఉన్న పుట్ట దగ్గర మహిళలు ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో నువ్వుల పిండి, కొబ్బెర, సలువ పిండి, పూలు, పాలు తదితర పూజా ద్రవ్యాలతో పుట్ట దగ్గర ఉంచి పూజలు చేశారు. అలాగే ఆయా గ్రామాలలో ఉన్న నాగుల పుట్ట దగ్గర భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం

**-ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 16 పల్లె వెలుగు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు



వరమని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు. మండలంలోని కోటకందుకూరు గ్రామానికి చెందిన హుస్సేన్ సా కుటుంబానికి 4.40 లక్షల సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం ఎమ్మెల్యే అఖిలప్రియ అందజేశారు. చెక్కును అందుకున్న హుస్సేన్ షా కుటుంబ సభ్యులు ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకి, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ కమిటీ–7 ఉపాధ్యక్షులు సుద్దపల్లె సమీరా, సున్నే సాబ్ గారి మా భాష, నర్సిపల్లి ఇస్మాయిల్, అళ్ల సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# దేవర్ల వారి వివాహ రిసెప్షన్ మహోత్సవంలో

**ఎర్రకోట రాజీవ్ రెడ్డి ,,,,,,**



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 16 నందవరం మండలం ముగతి గ్రామస్తులైన ఎం. లావణ్య ఎం. పురుషోత్తం రెడ్డి ఏకైక పుత్రుడు చి. గౌతమ్ ఢ చి.ల.సౌ. కె. రోహిణి నూతన దంపతుల వివాహ రిసెప్షన్ మహోత్సవానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నూలు పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో దేవర్ల కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ఎర్రకోట రాజీవ్ రెడ్డి కి దేవర్ల కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు గౌతమ్ ఢ రోహిణి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవర్ల కుటుంబ సభ్యులు, నందవరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెదగద్దాడ హైస్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రంపచోడవరం:(పల్లె వెలుగు దినపత్రిక):80వ భారత దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని



పురస్కరించుకొని స్థానిక రంపచోడవరం మండలం పెదగద్దాడ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఔత్సాహికులు గత సంవత్సరం చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకుప్రోత్సహించినటువంటి ప్రోత్సాహకాలు నగదు రూపంలో అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు శ్రీ దుర్గా ప్రసాద్ గారు గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో తెలుగు సబ్జెక్టుల్లో మొదటి స్థానం పొందిన విద్యార్థినికి 5000 రూపాయలు ప్రోత్సాహకం మరియు గ్రామంలో గారు గతంలో ప్రకటించిన మొదటి బహుమతి వెయ్యి రెండవ బహుమతి 500 మూడో బహుమతి 2గా ఈ కార్యక్రమంలో చైర్మన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది . మరియు ఉపాధ్యాయ బృందం గిఫ్టులు పెన్నుల రూపంలో అందించడం జరిగింది చైర్మన్ గారు ఉపాధ్యాయ బృందం పిల్లలకు చాక్లెట్లు పంచారుహైస్కూల్ కమిటీ చైర్మన్ టి వీరబాబు(అడ్వకేట్) ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## లైన్‌మ్యాన్ అప్పన్నదొరకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం

రంపచోడవరం,ఆగస్టు 16(పల్లె వెలుగు దినపత్రిక):అల్లూరి సీతారామరాజు జిల్లా




రంపచోవరంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల ముఖ్య వేదికపై జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ జెండా వందనం చేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను గుర్తించి ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా (తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ) విభాగంలో అంకితభావంతో పనిచేస్తున్న రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామానికి చెందిన లైన్‌మ్యాన్ కే. అప్పన్నదొర (గంగవరం మండలం జగ్గంపాలెం నివాసి) జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం (అవార్డు) అందుకున్నారు.గతంలో ఆయన అమలాపురం, కోరుకొండ, వై.రామవరం తదితర పలు మండలాల్లో విద్యుత్ శాఖలో సేవలు అందించి ప్రజల ప్రశంసలు పొందారు. తన విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధతను గుర్తించి కలెక్టర్ చేతుల మీదుగా ఈ పురస్కారం లభించడం ఎంతో గర్వకారణంగా ఉందని అప్పన్నదొర ఈ సందర్భం గా ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు

## కొన్ని సతీష్ ఆధ్వర్యంలో నందిగాంలో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం

శ్రీకాకుళం జిల్లా/నందిగాం, ఆగస్ట్ 16(పల్లె వెలుగు దినపత్రిక)స్థానికయువ నాయకుడు కొన్ని



సతీష్ ఆధ్వర్యంలో నందిగాం గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహం గా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు, నందిగాం గ్రామ పరిధి బిసి కాలనీ లో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటా తిరిగి ప్రజలను కలిసి, గత రెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది, సుభిక్షంగా ఉంటుందని ప్రజలకు భరోసా కల్పించారు. కార్మంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం గ్రామ ప్రముఖ నాయకులు మట్ట ప్రసాద్, బంగారి లోకేష్, కొన్ని ప్రసన్న కుమార్, కరగాణ లక్ష్మీనారాయణల తో పాటు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే బహుజనుల అభివృద్ధి సాధ్యం

రాజమహేంద్రవరం, ఆగస్టు 16 (పల్లె వెలుగు దినపత్రిక) బహుజనులు రాజ్యాధికారం సాధించడం ద్వారానే వారి అభివృద్ధి సాధ్యమవుతుందని రిటైర్డ్ డిజిపి, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ నేషనల్




కోఆర్డినేటర్ జే పూర్ణచంద్రరావు అన్నారు. ఆదివారం రాజమండ్రి ఆనం కళాకేంద్రంలో బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో వీరవల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జే పూర్ణచంద్రరావు బహుజన మహనీయులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అల్పసంఖ్యాకులైన కమ్మ, రెడ్డి వర్గాల పాలనలో బహుజనులకు సంక్షేమ ఫలాలు అందడం లేదని, 80 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో 111 బీసీ కులాలు అసెంబ్లీ గడప తొక్కలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు మార్గాని నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న బీసీల హక్కుల కోసం 40 ఏళ్లు పోరాడిన ఉద్యమ సారధి అని కొనియాడారు. రాజ్యాధికార సాధనకు పూర్ణచంద్రరావు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, మాజీ గౌడ శెట్టిబలిజ సంఘం చైర్మన్ పాలిక శీను, గుత్తుల సత్యనారాయణ బుల్లి, కే సంజీవరావు, పితాని కుటుంబరావు, బూడిద శరత్ కుమార్, పొట్లూరి దేవి, ఖాండవల్లి లక్ష్మి మరియు బహుజన సంఘాల మహిళలు, నాయకులు పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్ పై విస్తృత అవగాహన కల్పించాలి

రాజమహేంద్రవరం, ఆగస్టు 16 (పల్లె వెలుగు దినపత్రిక) ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా




పరిష్కరించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పీజీఆర్ఎస్‌పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సోమవారం బొమ్మూరు కలెక్టరేట్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్, మండల స్థాయి కేంద్రాలు, సచివాలయాల్లో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్‌లు యథావిధిగా జరుగుతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న 1100 కాల్ సెంటర్, మీకోసం వెబ్‌సైట్ సేవలపై విస్తృత ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని, ఈ క్యూ ఆర్ కోడ్‌ను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. మండల, మున్సిపల్ స్థాయిల్లో పీజీఆర్ఎస్ డే నిర్వహించి, హాజరైన వివరాలను సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కోఆర్డినేటర్లు నోడల్ అధికారులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలకు రెవెన్యూ డివిజన్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా కేంద్రంలోను, తహసిల్దార్లు, ఎంపిడిఓలు మండల కేంద్రాల్లోను హాజరవుతారని కలెక్టర్ కీర్తి చేకూరి వివరించారు

# పరమటూరులో 14 మంది రైతుల కాపరు వైర్లు చోరీ

### విజృంభిస్తున్న కాపర్ వైర్ దొంగలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 16 : కాపర్ దొంగలు విజృంభిస్తున్నారు. రైతులకు కంటిమీద కు నుకు లేకుండా చేస్తున్నారు. తమ ప్రయత్నాలకు ఎలాంటి అడ్డు అదుపు లేదంటూ, పోలీసు శాఖకే సవాల్ విసిరే విధంగా తమ ప్రయత్నాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. బండి ఆత్మకూరు మండలంలో వరుసగా కాపరువైర్లను ఎత్తుకెళుతూ కాపర్ దొంగలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అదు ను చూసి కాపర్ దొంగతనాలకు పాల్పడుతూ రైతుల మదిలో ఆందోళనను రేకెత్తిస్తున్నారు. ఎలినో ప్రభావం కారణంగా నీళ్లు కాలువలకు రాని పక్షంలో, కుందూ కాలువల వెంట రైతులు వారిని సాగు చేసి రాత్రి పగలు పొలాలను నీటితో తడుపుకునేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్న రైతుల కష్టాలను కాపర్ దొంగలు భగ్నం చేస్తున్నారు. ఈ నెల 10వ తేదీన కుందు నది వెంట మోటార్లు వేసుకున్న రైతులకు సంబంధించిన 60 మోటార్ల కాపర్ వైర్లను ఎత్తుకెళ్లారు. ఈనెల 13న మరో 80 మంది రైతులకు చెందిన విద్యుత్ వైర్లను కూడా కాపర్ దొంగలు అపహరించుకొని వెళ్లారు. తాజాగా పరమటూరు గ్రామంలో కాలువ వెంట ఉన్న 14 మంది రైతులకు సంబంధించిన కాపర్ వైర్లను కూడా ఎత్తుకెళ్లడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కైప శ్రీనివాసరెడ్డి పిక్కలి రమణ చాకలి రాంబాబు గంటా శీను రవి శ్రీనివాసులు బాబా దస్తగిరి రైతులకు చెందిన కాపర్ వైర్లను ఎత్తుకొని వెళ్లారని ఆ గ్రామ రైతులు పేర్కొంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది కాపర్ దొంగలు వైర్లను ఎత్తుకొని వెళు న్నారని అన్నదాతలు కలత చెందుతున్నారు. కాపర్ దొంగలు ఆగడాలకు అడ్డుకట్ట వేసేవారే లేరా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఒక మీటరు కాపర్ వైరు విలువ 150 రూపాయల దాకా ఉంటుందని, చీటికిమాటికి తమ వైర్లను దొంగలు ఎత్తుకెళుతుంటే, ఎన్నిసార్లని మళ్ళీ వైర్లు తెచ్చుకొని నీటి కోసం కాకపోతే అంటూ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# త్రినేత్ర వైన్స్ ముందు ట్రాఫిక్ బీభత్సం!

**☛ఇష్టారాజ్యంగా పార్కింగ్.. కీసరగుట్ట భక్తులకు నరకయాతన**

**☛ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ ఏది? ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి చూడరా?**

శ్రావణమాసంలో భక్తులకు తప్పని తిప్పలు






పల్లె వెలుగు దినపత్రిక. కీసర: కీసరలోని త్రినేత్ర వైన్స్ ముందు పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారుతోంది. మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చే వాహనదారులు ఇష్టారాజ్యంగా రోడ్డుపై వాహనాలు నిలిపివేస్తుండటంతో ప్రధాన రహదారిపైనే ట్రాఫిక్ కష్టాలు తలెత్తుతున్నాయి. వైన్స్ ముందు నుంచి మెయిన్ రోడ్డు వరకు వాహనాలు అడ్డంగా నిలుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కీసర నుంచి కీసరగుట్టకు వెళ్లే ప్రధాన మార్గంలోనే త్రినేత్ర వైన్స్ ఉండటంతో ఇక్కడికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మద్యం ప్రియులు వస్తుంటారు. అంకిరెడ్డిపల్లి, బోగారం, వన్నిగూడ, కీసర తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలతో వైన్స్ పరిసరాలు నిత్యం రద్దీగా మారుతున్నాయి.

**రోడ్డే పార్కింగ్ స్థలమా?**

వైన్స్ వద్ద వాహనాలు నిలిపేందుకు సరైన నియంత్రణ లేకపోవడంతో ఎవరికి తోచిన చోట వారు వాహనాలు నిలిపేస్తున్నారు. వైన్స్ ముందు నుంచి ప్రధాన రహదారి వరకు వాహనాలు వరుసగా నిలవడంతో ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు దుకాణాల ఏర్పాటు, మరోవైపు ఇష్టారాజ్య పార్కింగ్.. వెరసి ప్రధాన రహదారి కుంచించుకుపోయిన పరిస్థితి కనిపిస్తోంది.

ప్రధాన రహదారిపైనే ఈ తంతు జరుగుతున్నా ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ? అంటూ స్థానికులు నిలదీస్తున్నారు.

ప్రస్తుతం శ్రావణమాసం కావడంతో కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. నగరం నుంచి కీసరగుట్టకు వచ్చే భక్తుల వాహనాలు ఇదే మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది. అలాంటి కీలక సమయంలో వైన్స్ ముందు అడ్డగోలు పార్కింగ్‌కు అడ్డుకట్ట లేకపోవడంతో భక్తుల వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు స్వాగతం పలకాల్సిన మార్గం.. వైన్స్ ముందు ట్రాఫిక్ తిప్పలతో ఇబ్బందుల మార్గంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు నిద్రలో ఉన్నారా?

ప్రధాన రహదారిపై వాహనాలు అడ్డంగా నిలిపితే వెంటనే చర్యలు తీసుకోవాల్సిన ట్రాఫిక్ పోలీసులు.. ఇక్కడ మాత్రం పరిస్థితిని ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైన్స్ నిర్వహణపై పర్యవేక్షణ చేయాల్సిన ఎక్సైజ్ శాఖ కూడా ఈ పరిస్థితిని పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. వైన్స్ వ్యాపారం చేసుకోవడం ఒక విషయం.. ప్రజలకు, భక్తులకు ఇబ్బంది కలిగేలా రహదారినే పార్కింగ్ స్థలంగా మార్చడం మరో విషయం అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

**ఇకనైనా చర్యలు ఉంటాయా?**

కీసర పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా త్రినేత్ర వైన్స్ వద్ద పరిస్థితిని పరిశీలించి, రోడ్డుపై వాహనాల ఇష్టారాజ్య పార్కింగ్‌కు చెక్ పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భక్తుల రాకపోకలు మరింత పెరిగేలోపే అధికారులు స్పందించకపోతే ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. రోడ్డుపై అడ్డగోలు పార్కింగ్ కనిపిస్తే వెంటనే చలాన్లు వేసే ట్రాఫిక్ పోలీసుల నిఘా.. త్రినేత్ర వైన్స్ ముందు ఎందుకు కనిపించడం లేదంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొంటారా? లేక వైన్స్ ముందు ట్రాఫిక్ తిప్పలు ఇలాగే కొనసాగుతాయా?

# డాక్టర్ ప్రియాంక కుటుంబానికి న్యాయం జరగాలి బుట్టా రేణుక,

**● నిష్పక్షపాత దర్యాప్తు చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలి,,,,,, ● ప్రమాదమే అయితే రెండోసారి వాహనం తలపైకి ఎందుకు తీసుకెళ్లారు.. ● ఇది ప్రమాదమా.**

**● ఉద్దేశపూర్వక హత్యా.. ప్రభుత్వం తేల్చాలి,,,,, ● నిందితులను కాపాడే ప్రయత్నాలు ఉంటే వారినీ బయటపెట్టి శిక్షించాలి,,,,,,**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 16 ఎక్లాస్పూరం గ్రామం, అయిజ మండలం, అయిజ నియోజకవర్గం, జోగులాంబ గద్వాల్ జిల్లా, ఆగస్టు 16, 2026: డాక్టర్ ప్రియాంక కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఘటనపై నిష్పక్షపాత, పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదమే అయితే వాహనం తిరిగి వెనక్కి వచ్చి డాక్టర్ ప్రియాంక తలపైకి మరోసారి వెళ్లినట్లు వస్తున్న అంశంపై ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని శ్రీమతి బుట్టా రేణుక ప్రశ్నించారు. ఇది ప్రమాదమా.. లేక ఉద్దేశపూర్వక హత్యా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరిపి నిజాలను ప్రజల ముందుంచాలని కోరారు. పూర్తి సీసీ కెమెరా ఫుటేజీని బహిర్గతం చేసి, నిందితులను కాపాడేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిని కూడా గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీమతి బుట్టా రేణుక డిమాండ్ చేశారు. మహిళలు, ఆడపిల్లలకు భద్రతపై నమ్మకం కలిగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, డాక్టర్ ప్రియాంక కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు ఎంకే శివప్రసాద్, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, సీనియర్ నాయకులు కేఆర్ రామకోటేశ్వర్ రెడ్డి, నందవరం మండల కన్వీనర్ జే శివారెడ్డి గౌడ్, ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి నజీర్ అహ్మద్, ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ, ఎమ్మిగనూరు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్ రమేష్, కర్నూలు జిల్లా బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగలదిన్నె రమేష్, ఎమ్మిగనూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కరే రాము, ఎమ్మిగనూరు పట్టణ మూడవ వార్డు అధ్యక్షులు చేనేత మల్లీ, నాగలదిన్నె గ్రామ ఉపాధ్యక్షులు గిరి లింగమూర్తి, నాయకులు సాయ వినోద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు,బి


# శ్రీకృష్ణ సంతోషిమాత సహిత అయ్యప్పస్వామి దేవాలయ ప్రారంభోత్సవానికి సన్నాహాలు

**-శుభకార్యాలకు శ్రీకారం చుట్టిన వినాయకుని బియ్యం కట్టే కార్యక్రమం**

అనపర్తినియోజికవర్గప్రతినిధి, కర్రిదుర్గారెడ్డి(పల్లె వెలుగు )బలభద్రపురం, ఆగస్ట్16:తూర్పుగోదావరి జిల్లా అనపర్తినియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో హిందూ సంప్రదాయం ప్రకారం ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా ముందుగా విఘ్నేశ్వరుని పూజతో శ్రీకారం చుట్టడం ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తూ శ్రీకృష్ణ సంతోషిమాత సహిత అయ్యప్ప స్వామి వారి దేవాలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన శుభకార్యాలకు ఆదివారం వినాయకుని బియ్యం కట్టే కార్యక్రమంతో శ్రీకారం చుట్టారు. దాతలు అందరూ దంపతులు చేతులు మీదుగా వినాయకుడి బియ్యం కట్టే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయకుని అనుగ్రహంతో ఆలయ నిర్మాణ పనులు ఎటువంటి విఘ్నాలు లేకుండా పూర్తికావాలని, నవంబర్ 25న జరగనున్న ఆలయ ప్రారంభోత్సవం వైభవంగా జరగాలని ఆకాంక్షించారు.

ఈ ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే విధంగా పలు దేవతామూర్తుల ఆలయాలను నిర్మిస్తున్నారు. ప్రధానంగా మహాగణపతి, కన్నెమూల గణపతి, కుమారసుబ్రహ్మణేశ్వరస్వామి, అయ్యప్పస్వామి, సంతోషిమాత, వాసుదేవుడు తదితర దేవతామూర్తులకు ఆలయాలను ఏర్పాటు చేస్తున్నారు. అయ్యప్పస్వామి వారి ప్రధాన ఆలయంతో పాటు పవిత్రమైన 18 మెట్లు, ధ్వజస్తంభం కూడా ఏర్పాటు చేస్తున్నారు. కన్నెమూల గణపతి ఆలయానికి కర్రి నారాయణరెడ్డి శ్రీమతి లక్ష్మీకాంతంమహాగణపతి ఆలయానికి క్రీ.శే. మేడపాటి చెల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య సత్యవతి, వారి కుమారుడు సత్యనారాయణరెడ్డి, శ్రీమతి వరలక్ష్మి దంపతులు దాతలుగా వ్యవహరిస్తున్నారు. కుమారసుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయానికి క్రీ.శే. సత్తి వీరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దాతలుగా ముందుకు వచ్చారు. శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయానికి కొవ్వూరి వెంకటరెడ్డి, శ్రీమతి వెంకయమ్మ దంపతులు, వారి కుమారుడు కొవ్వూరి సతీష్‌రెడ్డి (కోట సతీష్), శ్రీమతి శ్రీదేవి దంపతులు దాతలుగా ఉన్నారు.

వాసుదేవుడు ఆలయానికి కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, శ్రీమతి శ్రీలక్ష్మి దంపతులు, ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి, శ్రీమతి చంటిమ్మ దంపతులు దాతలుగా ఉన్నారు. సంతోషిమాత ఆలయానికి కొవ్వూరి వెంకటరెడ్డి, శ్రీమతి సీతామహాలక్ష్మి దంపతులు (మణికంఠ ఏజెన్సీ) దాతలుగా సహకరిస్తున్నారు. ధ్వజస్తంభానికి కర్రను పోతంశెట్టి కనికిరెడ్డి, శ్రీమతి రాజేశ్వరి దంపతులు (రావులపాలెం) సమర్పించారు. ధ్వజస్తంభానికి తాపడం క్రీ.శే. తాడి సత్తిరెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య సుబ్బలక్ష్మి, వారి కుమారుడు అచ్చిరెడ్డి, శ్రీమతి అనూష దంపతులు చేయించారు. పద్దెనిమిది మెట్లకు చిర్ల వీరరాఘవరెడ్డి దంపతులు దాతలుగా ఉన్నారు. అయ్యప్ప స్వామి వారి 18 మెట్లకు ఇరువైపులా కరుప్పస్వామి, కరుత్తస్వామి ఆలయాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు ఆలయాలకు ప్రస్తుతానికి దాతలు ఎవరూ లేరు. మాలిగాపురత్తమ్మ ఆలయానికి క్రీ.శే. సబ్బేళ్ళ సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మి, వారి కుమారుడు సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి), శ్రీమతి గౌరీలక్ష్మి దంపతులు, సబ్బేళ్ళ వీరరాఘవరెడ్డి (ఎంపీటీసీ), శ్రీమతి సుజాత దంపతులు దాతలుగా ఉన్నారు. అష్టలక్ష్ములు మరియు పులి వాహనం విగ్రహానికి పడాల రామారెడ్డి, శ్రీమతి వీరయ్యమ్మ దంపతుల కుమారుడు పడాల సురారెడ్డి (బరంపురం సూరిబాబు), శ్రీమతి కుసుమ దంపతులు దాతలుగా ఉన్నారు. ఆలయానికి అవసరమైన గ్రానైట్‌ను గోలుగూరి వెంకటరెడ్డి, శ్రీమతి సంధ్య దంపతులు (రావులపాలెం) సమకూర్చుతున్నారు. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి క్రీ.శే. రంగంపేటకు చెందిన మల్లిడిసత్యనారాయణరెడ్డి (ఆర్.ఎస్.) జ్ఞాపకార్థం






వారి భార్య వెంకటరత్నం, వారి కుమారుడు సత్తిరెడ్డి, శ్రీమతి లక్ష్మి దంపతులు దాతలుగా సహకరిస్తున్నారు. మంచినీటి బోరును కీ.శే. మేడపాటి చంద్రకళ జ్ఞాపకార్థం వారి భర్త శ్రీనివాసరెడ్డి సమకూర్చుతున్నారు. మైక్ సెట్‌ను క్రీ.శే. మేడపాటి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య సురాయమ్మ (యం.ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్)సమకూర్చుతున్నారు. ఇలా శ్రీకృష్ణ సంతోషిమాత సహిత అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణంలో పలువురు దాతలు భక్తిశ్రద్ధలతో ముందుకు వచ్చి వివిధ ఆలయాలు, 18 పవిత్ర మెట్లు, ధ్వజస్తంభం, ఫంక్షన్ హాల్, గ్రానైట్, మంచినీటి బోరు, మైక్ సెట్ తదితర అవసరాలకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. వినాయకుని బియ్యం కట్టే కార్యక్రమంతో ప్రారంభమైన ఈ శుభకార్యాల అనంతరం నవంబర్ 25న జరగనున్న ఆలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రారంభోత్స వానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## చెరువువీధి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కర్రి దుర్గారెడ్డి(66 డి.ఆర్)పుట్టినరోజు వేడుకలు

అనపర్తిని యోజికవర్గ ప్రతినిధి, కర్రిదుర్గారెడ్డి,(పల్లె వెలుగు) బిక్కవోలు, ఆగస్ట్16 :



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలుమండలం బలభద్రపురం గ్రామం చేరువువీధి యూత్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస్ ఫైనాన్స్ ఫామ్ అధినేతలలో ఒకరు అయిన కర్రి దుర్గారెడ్డి(66 డి.ఆర్) పుట్టినరోజు వేడుకలును ఘనంగా నిర్వహించారు. ముందుగా కర్రి దుర్గారెడ్డి(66 డి.ఆర్)ని శాలువా పులమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం అక్కడకి విచ్చేసిన మిత్రులు అందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మిత్రుడు సబ్బేళ్ళ సత్యంద్ర రెడ్డి(8888)మాట్లాడుతూ మా మిత్రుడి ప్రతిపుట్టినరోజు మా చెరువువీధి యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుపుతాము అలాగే ఈ రోజు వృద్ధులుకి వికలాంగులుకి భోజనాలు,దుస్తులు పంచడం జరిగింది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సబ్బేళ్ళ రామారెడ్డి(రెడ్డి సంఘము ప్రెసిడెంట్)సబ్బేళ్ళ సుజాతా వీరరాఘవరెడ్డి (ఎంపీటీసీ)కర్రి దుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు) సత్తి వీరెడ్డి, సబ్బేళ్ళ సత్యాంద్ర రెడ్డి, తేతలి శ్రీనివాసరెడ్డి(జమిందార్),కర్రి గంగాధర్ రెడ్డి,సత్తి శ్రీకర్ రెడ్డి, మేడపాటి సురేష్ రెడ్డి,సబ్బేళ్ళ శివారెడ్డి(అయ్యప్ప)అయ్యప్ప, గులుగూరి దుర్గారెడ్డి(జగన్), రామారెడ్డి పాల్గొన్నారు

## ప్రతిభకు ఉత్తమ అవార్డు



కాట్రేనికోన, ఆగస్టు16(పల్లె వెలుగు) కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆర్.ఏడుకొండలకు 2026 వ సంవత్సరానికి గాను అవార్డ్ ఆఫ్ ఎక్స్ లెన్స్ పురస్కారం ఆగస్టు 15 తారీకున అందుకున్నారు. కాట్రేనికోన పిహెచ్సి వైద్యాధికారి నీ డాక్టర్ నీలిమ చేతులమీదుగా ఈ అవార్డును ఏడుకొండలు అందుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆయన చూపిన చొరవ పోలియో వ్యాక్సినేషన్ లో అందించిన నిరంతర కృషి రోగులకు ఇందుబాటులో ఉంటూ నిరంతర కృషి వల్ల ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు.

## వేదాగ్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

పోలవరం జిల్లా, ఆగస్ట్16 (పల్లె వెలుగు) :రంప గ్రామం, భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని



పురస్కరించుకుని వేదాగ్ని ట్రస్ట్ అధినేత మంజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంప గ్రామంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదాగ్ని ట్రస్ట్ ఇంచార్జి చిన్నం కర్నేంద్రబాబు(టోనీ), రంప గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాను ఘనంగా ఎగురవేసి జాతీయ పతాకానికి వందనం చేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. దేశ సమైక్యత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశభక్తి నినాదాల మధ్య స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి.

## 1315వ రోజుకు చేరుకున్న లయన్స్ ఉచిత భోజన పథకం

తాళ్ళరేవు, ఆగస్టు 16 (పల్లె వెలుగు కాకినాడ జిల్లా తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లయన్ కె లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్స్ ఉచిత భోజన పథకం ఆదివారం నాటికి



1315వ రోజుకు చేరుకుంది. కెనడా నివాసి బిళ్ళకుర్తి నిర్విలాశ్రీత పుట్టినరోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె తల్లిదండ్రులు లయన్ జయ వివేక్ రెడ్డి, లయన్ సత్యపావని మరియు తాతయ్యలు, నానమ్మ, అమ్మమ్మ లయన్ శ్రీనివాసరెడ్డి, లయన్ విజయ లావణ్య, టి శేషారెడ్డి, రాణి ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజనాలు, బిస్కెట్ ప్యాకెట్లు, స్వీట్ సేమియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభాగ్యుల ఆకలి తీరుస్తున్న కుటుంబ సభ్యుల సేవా దృక్పథాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. పుట్టినరోజు జరుపుకుంటున్న నిర్విలాశ్రీతకు లయన్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలిపారు. సమాజంలోని పేదలకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు

# బలభద్రపురంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నూతన వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి.**



అనపర్తిని యోజకవర్గ ప్రతినిధి, కర్రిదుర్గారెడ్డి,(పల్లె వెలుగు) బలబద్రపురం ఆగస్ట్16 : తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొవ్వూరి రామారెడ్డి(కోటరాము) నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందనిఅన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జాతీయ జెండాకు వందనం చేసి దేశాన్ని గౌరవించడం ప్రతి భారతీయ పౌరుడి ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయాన్ని సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండటమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. కార్యకర్తలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా పార్టీ కార్యాలయా న్ని ఏర్పాటు చేయడం అభినంద నీయమని పేర్కొన్నారు. గ్రామంలో పార్టీ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి, రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సబ్బేళ్ల కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, మండల పోలింగ్ బూత్ కన్వీనర్ బొడ్డు ముత్యాలరావు, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షులు కొవ్వూరి వెంకట రామారెడ్డి,వైస్సార్సీపీ గ్రామ మాజీ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి, సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి (ఎంపిటిసి-)వేండ పాటి ఆనంద రెడ్డి (ఎంపీటీసీ-2)తేతలి శ్రీనివాసరెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి (మాజీసర్పంచ్),సబ్బేళ్ళ వీరవెంకట సత్యనారాయణ రెడ్డి(మాజీ సొసైటీఅధ్యక్షులు),గుబ్బల ఆలేఖ్య లాజర్(మాజీ శాప్ డైరెక్టర్) సత్తి శ్రీనివాసరెడ్డి,పడాల వెంకటరెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి,నల్లమిల్లి పుల్లారెడ్డి, నల్లమిల్లి వెంకటకృష్ణా రెడ్డి, ఎల్ల బుచ్చిలింగం,కొనాల రామాకృష్ణారెడ్డి,బొడ్డు శ్రీను, నల్లమిల్లి రత్నారెడ్డి,ద్వారంపూడి చైతన్య బుల్లిస్వామి రెడ్డి,డోకుబుర్ర సత్యానందంవారి ఫ్రెండ్స్,మరియ గ్రామ వైస్సార్సీపీ సభ్యులు, గ్రామ నాయకులు, యువజన సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిక్కవోలు ఏ.ఎస్.ఐ పి.రఘు కు అతిఉత్కృష్ట సేవా పతకం

**-రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పురస్కారం..**



అనపర్తిని,యోజికవర్గ ప్రతినిధి, కర్రిదుర్గారెడ్డి (పల్లె వెలుగు)ఆగస్ట్16 :తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పి. రఘుకు అరుదైన గౌరవం దక్కింది. పోలీసు శాఖలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించినందుకు ఆయనకు అతిఉత్కృష్ట సేవా పతకం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోలీసు శాఖలో అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందికి సేవా పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఏఎస్ఐ పి. రఘు అతిఉత్కృష్ట సేవా పతకాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలకంగా వ్యవహరించినందుకు పి. రఘును ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిం చడం ద్వారా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని అధికారులు పేర్కొన్నారు. తన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం పట్ల ఏఎస్ఐ పి. రఘు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ విధులను అంకితభావంతో నిర్వహిస్తాననితెలిపారు. ఏఎస్ఐ పి. రఘుకు అతిఉత్కృష్ట సేవా పతకం లభించడంతో బిక్కవోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది, సహచర పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధు లు, స్థానికులు అభినందనలు తెలిపారు. పోలీసు సిబ్బంది అందించే సేవలను ప్రభుత్వం గుర్తించి సత్కరించడం ఇతర సిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుందని పలువురు పేర్కొన్నారు. బిక్కవోలు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ పి. రఘుకు ప్రతిష్టాత్మకమైన అతిఉత్కృష్ట సేవా పతకం లభించడంతో ఆయనకు అభినందనలువెల్లువెత్తుతున్నాయి.

## అలర్ట్ స్వచ్ఛంద సంస్థకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

అమలాపురం, ఆగస్టు 16 (పల్లె వెలుగు దినపత్రిక) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



కోనసీమ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా నిరోధం తదితర అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న అలర్ట్ స్వచ్ఛంద సంస్థ సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సంస్థ ప్రతినిధులను ప్రశంసా పత్రంతో సత్కరించింది. ఆగస్టు 15న అమలాపురంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రావిరాల, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా మరియు ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో అలర్ట్ స్వచ్ఛంద సంస్థకు ఈ ప్రశంసా పత్రం అందజేశారు. అలర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ కె వెంకటేశ్వరరావు సంస్థ తరపున అతిథుల చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అలర్ట్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు

## నూతన క్యాంప్ ఆఫీస్ నిర్మాణానికి భూమిపూజ

యానాం, ఆగస్టు 16 (పల్లె వెలుగు దినపత్రిక) నూతన క్యాంప్ ఆఫీస్ నిర్మాణానికి




పుదుచ్చేరి ాజౌణ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా,ాజౌణ అధికారులు పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించే లక్ష్యంతో ఈ నూతన భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. నూతన క్యాంప్ ఆఫీస్ నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాత్కాలిక ఏర్పాట్లపై మంత్రి దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో +వీజ బాలయోగి నగర్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్‌ను తాత్కాలిక క్యాంప్ ఆఫీస్‌గా సిద్ధం చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా మల్లాడి కృష్ణారావు అధికారులతో కలిసి సదరు కమ్యూనిటీ హాల్‌ను సందర్శించి, అక్కడి వసతులు, ఇతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసి తాత్కాలిక కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com